శ్రీ రమణ జ్యోతి
జూలై 2022
Sri Ramana Jyothi
July 2022

ఈ సంచికలో ... IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| **1.** | **డా॥ కే.యస్. గారి 96వ ప్రవచనం** | డా॥ వి. రామదాస్ మూర్తి | 3 |
| **2.** | **శ్రీదేవీ కాలోత్తర జ్ఞానాచార విభాగము** | తాడిమేటి సత్యనారాయణ | 10 |
| **3.** | **శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు (శ్రీ దేవరాజ ముదలియార్)** | జి. శ్రీహరిరావు | 20 |
| **4.** | **శ్రీ భగవాన్ రమణ మహర్షి భక్తాగ్రేసరులు** | మల్లాది ఫణిమాల | 25 |
| 6. | Becoming an Instrument of God | Dr K Subrahmanian | 30 |
| 7. | Ashtavakra Gita - 2 | V Krithivasan | 36 |
| 8. | Swami Suresananda | A Swaminathan | 41 |
| 9. | Dr K.S. - A Tribute | Rama Bharath | 47 |
| 10. | The Greatness of Feeding at Arunachal | | 49 |


**Events in Sri Ramana Kendram in July 2022**

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.
3. 13th - Guru Purnima
3. 27th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# మనసు నుండి స్వేచ్ఛ

డా॥ కే.యస్. గారి 96వ ప్రవచనం

అనువాదం: డా. వి. రామదాస్ మూర్తి

మోక్షమంటే ఏమిటి? భాషాపరంగా చెప్పాలంటే మోక్షమంటే స్వేచ్ఛ. ఏమిటీ స్వేచ్ఛ? మనమందరమూ ఆశించే స్వేచ్ఛ మనసు నుండి స్వతంత్రత. ధనవంతులం కాని పేదలం గాని, మనల్ని నిత్యం బాధించేది మనసు. ప్రొద్దున మేలుకొన్నప్పటి నుండి, పడుకునే సమయం దాకా ఎన్నో రకాల అలజడులు. నిద్రపోయిన క్షణం నుండి ఇక ఏ సమస్య వుండదు. కలలు రాని గాఢ నిద్రలో మనం ఎంతో సంతోషంగా వుంటాం. అప్పుడు ఈ లోకం, మన శరీరం, మన పేరు, ప్రఖ్యాతులకు సంబంధించిన స్పృహ వుండదు. ఏ రకమైన కోరికా లేని స్థితి వున్నందున మనం అసాధారణమైన సుఖాన్ని అనుభవిస్తాం. మనసు రంగంలో లేని స్థితిలో కలిగే ఆనందాన్ని మనం వాంఛిస్తాం.

## మనో నాశనం

గాఢ నిద్రలో అహం లేని స్థితిలో మనం అనుభవించే శాంతిని మనం మేలుకొని వున్నప్పుడు కూడ పొందవచ్చునని భగవాన్ అంటారు. యోగి ఎల్లప్పుడూ అదే శాంతిని పొంది వుంటాడు. ఎందుకంటే అతను మనో నాశనాన్ని చేశాడు. - నష్ట మానసో ఉత్కృష్ట యోగినః, ఫలితం వర్ణించ వీలుకాని ప్రశాంతత. మనసును నాశనం చేయడంతో అతను ఆత్మలో లీనమౌతాడు. స్వస్థితిం యతః

ఈ క్రమంలో, తనలో ఇతరులను, ఇతరులలో తననూ చూడగలుగుతాడు. ఏ అలజడి లేని ఈ అత్యుత్తమ స్థితి అష్టావక్ర గీతలో పేర్కొనబడి వుంది. అలాంటి స్థితిలో ఇక యోగి చేయవలసినది ఏముంటుంది? - కృత్యమస్తి కిం? మనసు ఆత్మలో లీనమైనందువల్ల యోగి చేయవలసినదేమీ వుండదు. అలాంటి స్థితిని స్వయంగా అనుభవించ వలసినవేనని భగవాన్ అంటారు, అప్పుడు ఏ కోరికా, అన్వేషణా వుండదు.

**అంతా మనమే**

ఏదో ఒకటి కావలెనన్న కోరిక వున్నప్పుడు మనం ఎన్నో పనులను చేస్తుంటాం. మనసు ఆత్మలో లీనమైనప్పుడు మరింకేదీ పొందడానికి లేదన్న అవగాహన వస్తుంది. మనం ప్రస్తుతం చూస్తున్న లాంటి ప్రపంచం అప్పుడుండదు. అంతా మనమే అన్న ఎఱుక కలుగుతుంది. ఉన్నది ఒక్కటే - ఏకమ్ అద్వితీయమ్. మరొకటి అన్నది లేదు. రెండవది అంటూ లేదు. నీవు బయట గమనించే ప్రపంచమూ ఆత్మలో వుంది. మరో విధంగా చెప్పాలంటే, లోపల, వెలుపల అన్నది లేదు. ఉన్నది ఒకటే, అది ఆత్మ. నీవు ప్రపంచంలోనూ, ప్రపంచాన్ని నీలోనూ చూస్తావు. దేని కోసం అన్వేషణ చేయని స్థితిలో, దేనినీ కోరే స్థితిలో లేక శాంతిని అనుభవిస్తావు.

దేనినీ అన్వేషించని మనసు వున్నప్పుడు, వున్న స్థితిలోనే ఆనందాన్ని పొందుతావు. వ్యక్తి దేనినీ కోరని స్థితిని చేరినప్పుడు ఎంతో సాధించాడని భావించవచ్చునని భగవాన్ అంటారు. ఏర్పడిన

పరిస్థితుల ప్రకారం నడుచుకుంటాడు. ఉన్న దానితో తృప్తి చెందుతాడు. మనసు కరిగి లీనమైనపుడు అన్వేషించే వాడు వుండడు. అప్పుడు పరమానందం అనుభవమౌతుంది. భగవాన్‌కు జరిగింది ఇదే. మరణానుభవం తరువాత ఆయన తరచు ధ్యాన స్థితిలోకి వెళ్ళిపోయేవారు. అలా వెంకటరామన్ సమయాన్ని వృథాపరుస్తున్నాడన్న ఆక్రోశంతో ఆయన మేనమామ, "ధ్యానం మీద ఆసక్తి వున్న నీకు చదువెందుకు? అన్నాడు. లౌకిక పరమైన విషయాలను దృష్టిలో పెట్టుకుని, వెంకటరామన్ బాగా చదివి, ఏదో వృత్తిలో స్థిరపడాలని ఆయన ఉద్దేశం. ఆ అబ్బాయి ఏ విషయాన్ని కోరడం లేదన్నది కుటుంబీకులు అర్థం చేసుకోలేదు. మనం అలాంటి స్థితిలో వున్నప్పుడే మనకు అది తెలియ వస్తుంది. అలాంటిది మనకే తెలియకుండ వస్తుంది. ఈ రోజా, రేపా, ఎల్లుండా అన్నది ఎవ్వరమూ చెప్పలేము.

## చురుకైన మనసే కారణం

మనసు చురుకుగా వున్నప్పుడు, అది ఏదో ఒక పనిని చేస్తూ వుండాలంటుంది. మనకు ఏదో ఒక సంకల్పం తడుతూ వుంటుంది. మనం ఏ సంకల్పమూ తీసుకోకూడదు అని అనుకోవడం కూడ ఒక సంకల్పమే! సంకల్పాలను తీసుకోకూడదని, అప్పుడు సంతోషంగా వుండగలుగుతారని భగవాన్ అనేవారు. మనసు వున్న కారణంగా ప్రతి రోజూ ఏదో ఒకటి చేయాలని అనిపిస్తూ వుంటుంది. ఎవరు ఇవన్నీ చేయాలనుకుంటున్నార"ని మనం ప్రశ్నించుకొంటే, అప్పుడు ఈ కార్యక్రమాల జోరు తగ్గుతుంది. సంకల్పాలు కూడ

తగ్గుతాయి. మోక్షంతో సహా ఏ విధమైన కోరికా లేకుంటే అలాంటప్పుడు చేయాల్సిందేముంటుంది? అసలు ఏమీ వుండదు. నీవు వాంఛల నుండి స్వేచ్ఛ పొందుతావు ఏ కోరికా వుండదు.

నీవు చేయవలసిన పనిని శక్తివంచన లేకుండ చేయాలని అంటారు భగవాన్. దీర్ఘకాల ప్రణాళికలను వేసుకుంటే అన్ని రకాల సమస్యలు మొదలై కష్టాలకు దారి తీస్తుంది. తమ జీవితం నుండి ఒక ఉదాహరణను ఇచ్చారు.

## సంకల్పం నిరుపయోగం

ఒకసారి భగవాన్ ‘‘ఏమిటిది? నేను ప్రతిరోజూ తింటున్నాను. ఈ రోజు ఏమీ తినదలచుకోలేదు. నేను ఇక్కడే వుంటే, తినాల్సి వస్తుంది’’ అనుకున్నారు. బాగా ప్రొద్దుటే లేని నిశ్శబ్దంగా విరూపాక్ష గుహనుండి ఎవరికీ తెలియకుండ కదిలారు. ఏమీ తినకుండ కొండమీద సంచరిద్దామని సంకల్పం చేసుకున్నారు. ఒక అరమైలు అలా నడిచారో లేదో, తలా ఒక గోతాన్ని మోస్తున్న ఏడుగురు స్త్రీలు ఎదురొచ్చారు. వాళ్ళు, ‘‘స్వామీ! తమ కోసం ఎదురు చూస్తున్నామని’’అన్నారు. కారణం అడిగినప్పుడు ‘‘మా దగ్గర కొన్ని నారింజపండ్లు వున్నాయి. మీరు తీసుకోవాలి’’ అంటూ ఒక్కొక్కరు ఒక్కొక్క పండును ఇచ్చారు. భగవాన్ ‘‘ఇది చాలా ఆశ్చర్యంగా వుంది. ఇతరులు ఇచ్చేవి ఏవీ తినకూడదని అనుకుంటూ ఇటు వచ్చాను. సాధారణంగా నాకు ఒక పండుని ఇస్తారు. అలాంటిది వీళ్ళు ఏడు పండ్లను ఇచ్చారు.

తమను చూడడం వల్ల ఏదో ఒకటి యిస్తున్నారని తలచి ఏదైనా ఒక గుహలో దాక్కుందామన్న ఉద్దేశంతో వెళ్ళి కొంత సేపు వున్నారు. దాదాపు సాయంత్రం 5 గంటల సమయానికి నడుస్తున్నప్పుడు మానవాళి రామస్వామి అయ్యరు అన్న భక్తుడు హడావుడిగా ఎదురొచ్చాడు. తాను ఆ రోజంతా మహర్షి కోసం వెదుకుతున్నాని ప్రత్యేకంగా మహర్షి కోసం కొంత రసం, ఒక మామిడి పండు తీసుకొచ్చానని కోరాడు. కాదనలేక భగవాన్ వాటిని స్వీకరించారు.

ఆ రోజున మరొక ఏడు సందర్భాలు అలాంటివి జరిగాయట. కదలకుండ విరూపాక్ష గుహలో కూర్చొని వుంటే తినేదానికంటే, ఎంతో ఎక్కువ ఆ రోజు తినాల్సి వచ్చింది. ఏమీ తినకూడదని సంకల్పం చేసిన రోజున అలా జరిగింది. అందుకే చిన్నపాటి సంకల్పాలు కూడ చేయరాదు. ఏది సంభవించినప్పటికి దానికి తలొగ్గ వలసిందే. వైరాగ్యమంటే అదే. దేనినైనా కోరినా, ఫలానిది వద్దనకున్నా అది కూడా సంకల్పమే.

## మనకూ, జ్ఞానులకు తేడా

మనలాగే, జ్ఞానులు కూడ తింటారు, ఇతరులతో మాట్లాడతారు, ఎన్నో పనులను చేస్తుంటారు. అందుకే మనకూ, వాళ్ళకూ తేడా ఏముందని మనం ఆశ్చర్యపోతాము. అసలు భేదమేమిటంటే, జ్ఞాని ఇవన్నీ స్వాభావికంగా, అనుకోకుండ చేస్తారు. వారి చర్యలు, మన విషయంలో లాగ కాకుండ, ఏ కోరికపైన

ఆధారపడి వుండదు. ఇలాంటి సంగతుల గురించి ఆలోచన అంటూ వుండదు. మన విషయానికొస్తే, ఏదైనా లభించినప్పుడు ఆనందిస్తాం. లభించకపోతే దుఃఖిస్తాం. అలాంటి కలతల నుండి జ్ఞాని దూరంగా వుంటాడు. ఎప్పుడూ తన్మయానందంలో వుంటాడు. మన మనసులను ఉపయోగించి అలా ప్రవర్తించలేము. ఎందుకంటే ఆ స్థితి అనుభవించవలసినదే తప్ప, వివరించడానికి వీలుకానిది.

మనసు చురుకుగా వున్నప్పుడు, అది ఏదో ఒకటి చేస్తూ వుండాలని కోరుకుంటుంది. మనసు లేనప్పుడు ఏ కోరికా వుండదు. ఏమి చేయడానికీ ఆసక్తి లేకుండ, నీవు నీవుగా వుంటావు. అందరూ ఆ స్థితినే కావాలంటారు. చేయవలసినది చేసి, అలా వుండి పోవాలి. అలాంటి ఆనంద స్థితిలో నీవు సాధించినందుకు అతి సంతోషం కాని, సఫలం కానప్పుడు నిరుత్సాహం కాని కలుగదు. హరిద్వార్, హృషీకేష్ లాంటి ప్రదేశాలలోని, ఋషి, సాధువులను చూసినప్పుడు ఆశ్చర్యపోతాము. అసలు వాళ్ళు ఏమి చేస్తారు? ఊరికే ఏమి చేయక కూర్చొని వుంటారు. అదే, మనమైతే, ఏమీ చేయకుంటే ఎంతో ఇబ్బందిగా అనిపిస్తుంది. ''సమయాన్ని వృథా చేయకు'' అని చెబుతుంటారు. అందుకే, ఏ పుస్తకాన్నో చదవడం లేదా టి.వి. చూడడం లాంటివి చేస్తాము. ఏ పనిని చేయకుండ వుండడం మనకు అతి కష్టమైనదిగా భావిస్తాం. కదలకుండ వుండి మన మనసు మీద కేంద్రీకరించడం అతి గొప్పది, కాని దానినే ఎంతో కష్టమైనదిగా భావిస్తాం.

## మాటల మాధ్యమం అక్కర లేదు

జ్ఞానికి సంబంధించినంత వరకు, వారి మనసు నశింప జేయ బడి వుంటుంది.. వారి సమక్షంలో వున్నప్పుడు వారు మన మనసును కూడ నిర్వీర్యపరుస్తారు. వారికి మన మనసును ఆధీనపరుస్తాం. మన కష్టాలను వారితో చెప్పుకున్నప్పుడు, ఒక అర్థం కాని శాంతి లభిస్తుంది. సాధారణ వ్యక్తులను సమీపిస్తే వారు సమస్యలున్నప్పుడు ఏదో ఫలానిది చేయమని చెబుతారు. శుద్ధ చైతన్యరూపులై మనలాంటి మనసు లేనివారు, ఆ చైతన్యానినే మనకూ అందిస్తారు. అంటే, మాటల అవసరం లేకుండ వారి నుండి శాంతి లభించడం వల్ల మనం ఆనందంగా తిరిగి వస్తాము. ఆ స్థితి ఒక వారం ఆపైన కూడ అనుభవం లోకి రావచ్చు. మాటల మాధ్యమంతో అవసరం లేకుండ జ్ఞాని శాంతినిస్తారు. భగవంతుని అనుగ్రహం వల్ల మనం మనస్సును ఆధీనపరచుకుని ఆ ప్రశాంత స్థితిని అందుకోవచ్చు. అంతులేని పునర్జనల వల్ల మళ్ళీ మళ్ళీ సంభవించే సంసార బంధాలను తొలగించమని శంకరాచార్యులు తమ 'భజగోవిందం'లో ప్రార్థిస్తారు. పరమ గురువైన దక్షిణామూర్తి భవబంధాలను తొలగించే వైద్యుడు.

**శ్రీ రమణ గురుడు నరుడే**
**కారణ కార్యాదియైన మన తత్త్వంబౌ**
**తీరిచి తత్త్వరహస్యము**
**దారత బోధింపగోరి ధాత్రి జనించెన్.**

- శ్రీమతి సూరి నాగమ్మగారు

# శ్రీ దేవీ కాలోత్తర జ్ఞానాచారవిచార విభాగము

తాడిమేటి సత్యనారాయణ

వేద అగమములు పరమవస్తువును పొందుటకు మార్గము చూపు జ్ఞాన దీపములు. ఇందు వేద శిరో భాగమైన ఉపనిషత్తులు కేవలము అద్వైతమైన స్వరూపమునే చెప్పుచున్నవి.

సగుణ బ్రహ్మ స్వరూపముగా నున్న దేవతామూర్తులను, వాటిని అకారములుగా చేసి ప్రతిష్ఠించు పద్ధతులను, విగ్రహములను అర్చించి ఆరాధించవలసిన క్రమములను, ఆ మూర్తులున్న దేవాలయముల అమరికలను, గోపుర నిర్మాణములను, కుంభాభిషేకములు చేయు విధులను, విగ్రహములకు తగినట్లు విరివిగా చెప్పుట ఆగమముల ఉద్దేశ్యము.

ఆలయములకు సంబంధించిన వాపీ, కూప, తటాక నిర్మాణములను గూర్చి అతి సుందరముగ అగమములలో చెప్ప బడి యున్నది. మన భారతదేశపు దేవాలయము లన్నియు ఆగమ విధుల ప్రకారము నిర్మింపబడినవే. అర్చా విగ్రహములను, వాని పూజా క్రమములను చూచినచో అవి ఏదో ఒక ఆగమమునకు చెందిన విధానముల ప్రకారమే జరుగుట తెలుసుకొనవచ్చును.

వైదిక సంప్రదాయ ప్రకారము పూజలు జరుగు దేవాలయములు అతి తక్కువ. అందును పూజ ఒక్కటే వైదికమగును. దేవాలయ నిర్మాణములన్ని ఆగమ శిల్పములకు

చెందినవే. ఈ ఆగమముల నుండి అనేక ఉపాగమములు వ్యాప్తిలో నున్నవి.

అటువంటి ఉపాగమములలో నొకటి - ‘‘శ్రీదేవీ కాలోత్తరము’’ అను ఈ జ్ఞాన కాండము. శ్రీ భగవాన్ కొండమీద విరూపాక్ష గుహలో నున్న ఆరంభ కాలములో, ఒకరు గ్రంథాక్షర సంస్కృత ఆగమ గ్రంథముల తాళ పత్రములను తీసుకొని వచ్చి భగవానునికి చూపించిరి.

వాటిని తిరగవేస్తూ చూసిన శ్రీ భగవాన్, క్రియలను, చర్యలను గురించి విస్తారముగ తెల్పు ఆగమములో, అందులోనూ ఉపాగమములో, ఈ విధముగ పూర్ణ అద్వైత జ్ఞానమును బోధించు శ్రీదేవీ కాలోత్తర జ్ఞానాచార విచార విభాగము, సర్వ జ్ఞానోత్తర - ఆత్మ సాక్షాత్కార విభాగములను చూసి ఆశ్చర్య చకితులైరి. అందు నిర్వికార పరబ్రహ్మ తత్త్వమును గూర్చి చాల విపులముగా తేట తెల్లముగా తెల్పబడియున్నది.

ఈ రెండు ప్రకరణములలో ఈశ్వరునిచే దేవికి ఉపదేశము చేయబడిన దొకటి, సుబ్రహ్మణ్యునకు ఉపదేశించినది మరొకటి యగును. మహర్షి ఈ రెండును తమ అనుభూతికి తగినట్లు ఉండుటను చూసి, ఒక చిన్న నోటు పుస్తకమునందు అందముగా అచ్చు వేసినట్లు దేవనాగరి లిపిలో వ్రాసికొనిరి. తదుపరి విరూపాక్ష గుహలో నున్నప్పుడే 85 శ్లోకములు కలిగిన “శ్రీదేవీ కాలోత్తర - జ్ఞానాచార విచార విభాగము”ను శ్లోకమునకొక వెణ్బా చొప్పున

తమిళము లోనికి అనువదించి అనుగ్రహించిరి. అది ఆ కాలము నందే భక్తులచే ముద్రింపబడి ప్రచురింపబడినది.

ఈ ''దేవీ కాలోత్తరము''ను భగవాన్ తమిళములోనికి అనువదించిన సందర్భము చాల రసవంతమైనది. తంజావూర్ కుప్పుస్వామిరాజా అను నౌకరు అద్వైతపరమైన ఆగమములను సేకరించుటకు సంకల్పించి, ఆయన తన మిత్రుడు యజ్ఞరామ దీక్షితులను ఈ పనికై నియమించిరి. దానికై దీక్షితులు పలు చోట్ల కేగి కొన్నిటిని సేకరించిరి.

యజ్ఞరామ దీక్షితులు ఒకసారి భగవాన్ దర్శనమునకు వచ్చినప్పుడు, తాము తలపెట్టిన విషయమును గురించి భగవాన్‌తో చెప్పిరి. అంతకు ముందే అరుణాచలేశ్వర దేవాలయ అర్చకులు చిన్నస్వామిగారి కుమారుడు రామలింగము, వృద్ధాచలములో గల (దక్షిణదేశములో ఒక క్షేత్రము) తమ బంధువుల యింటినుండి, కొన్ని ఆగమములు వ్రాయబడ్డ తాళపత్రముల కట్టలను తీసుకొని వచ్చి భగవానునికి చూపించియుండిరి. అందు అద్వైతపరమైన ఈ ఆగమ గ్రంథము కూడ ఉండినది.

దీక్షితులు తాము సంకల్పించిన విషయమును గూర్చి చెప్పిన వెంటనే భగవానునికి ఇది జ్ఞప్తికి వచ్చెను. దాని గురించి దీక్షితులు గారితో చెప్పగా, వారు ఆ గ్రంథమును తీసుకొని వచ్చి శ్రీ భగవానునికి చూపి, అందులోని కొన్ని భాగములను వ్రాసికొను చుండిరి.

అప్పుడు ''నేనెందుకు ఊరికే కూర్చోవలె''నని భగవాన్ కూడ ఒక విభాగమును వ్రాసిరి. అయితే వ్రాసిన ఆ ప్రతిని ఎక్కడో వదలివేసిరి. తదనంతరం, వెణ్బావరుసలో కొన్ని పద్యములను వ్రాయుటకు పూనుకొన్నప్పుడు, మునుపు తాము వ్రాసిన ''దేవీ కాలోత్తర'' శ్లోకములు ఒకటి తర్వాత నొకటి వరుసగా జ్ఞాపకమునకు రాసాగినవి. వాటి తమిళ అనువాదమే ఈ గ్రంథము. ఈ విధముగ మూలమును మరల చూడకనే, జ్ఞాపకముల ఆధారముగా ఈ గ్రంథము వ్రాయబడినది. శ్లోకమున కొక వెణ్బా చొప్పున భావయుక్తముగా స్వచ్ఛమైన తమిళములో రూపొందినది ఈ శ్రీ దేవీ కాలోత్తర జ్ఞానాచార విచార విభాగము.

కొన్ని సంవత్సరముల తర్వాత, తల్లి అళగమ్మాళ్ సమాధి దగ్గర వసించిన కాలంలో ''శ్రీరమణ గ్రంథమాల'' మొట్టమొదట ప్రచురించబడినప్పుడు ఈ దేవి కాలోత్తర వెణ్బాలను (శుక్ల ఛందస్సులు) మళ్ళీ భగవాన్ ఒకసారి చూచిన పిదప అందు చేర్చబడినది. తదుపరి కొన్ని సంవత్సరముల అనంతరం భక్తుల కోరికను మన్నించి 62 శ్లోకములు గల ఆత్మసాక్షాత్కార ప్రకరణము నకునూ శ్లోకముననొక వెణ్బా చొప్పున తమిళములో అనువదించిరి. శ్రీరమణ గ్రంథమాల (తమిళము) తదుపరి ప్రచురణలో యిది కూడ చేర్చబడినవి.

ఎవరి ప్రోద్బలము లేక భగవాన్ తానుగా ''శ్రీదేవీ కాలోత్తర జ్ఞానాచార విచార విభాగము''ను తమిళములోనికి అనువదించు

టయే, ఈ గ్రంథము యొక్క ఘనతను చెప్పకనే చెప్పెను. ఈ గ్రంథము కేవలము బ్రహ్మమును గూర్చియే చెప్పి, మిగతా వాటిని వదిలివేయుము, వదిలివేయుము అని చెబుతూ, వస్తు లక్షణమును ధృడ పరచి, ఇతరములను వదిలిపెట్టుటకు మనసును చంచలత్వమునుండి బయటికి లాగుచున్నది. ఇందుకే ఈ గ్రంథముపై భగవానునికి అంత మక్కువ. భగవాన్ యొక్క అవతారమే (ప్రత్యక్షస్థితియే) గ్రంథమునకు తగిన ఉదాహరణ (ప్రమాణము)

## శ్రీదేవీ కాలోత్తర జ్ఞానాచార విచార విభాగము వ్యాక్యానువాదము మంగళము

పరమశివుడు తన నోటితో, పార్వతిదేవి చెవిలో బోధించి అనుగ్రహించిన, ఈ దేవీ కాలోత్తరమును జ్ఞానమార్గమును అనుసరించి సద్గతిని పొందిన వారి మహత్తర పంట ఫలముగా ప్రకాశించు, ఆనందమయ అమృతమైన అద్వైత మౌనమగు సర్వసాక్షి రూపుడగు గజాననుని హృదయమున ధ్యానింతువు గాక.

### వ్యాఖ్య

పరమశివుడు దేవి చెవిలో ఈ గ్రంథమును బోధించినట్లు చెప్పబడినది. వినిపించెను అనుటకు బదులుగా బోధించెను అని చెప్పబడినది. దీని భావమేమనగా వినుట అనగా మన ఇచ్ఛ ఉన్నను లేకున్నను ఏశబ్దమునైనను చెవిలో పడు శబ్దమగును. బోధించుట అనగా శబ్దమును ఇంద్రియము ద్వారా బాగుగ

బోధపడునట్లు చేసి దాని అర్థమును మనసున హత్తుకొనునట్లు చేయుటయే.

ఈ గ్రంథములో నుపదేశించిన జ్ఞానమార్గమును అనుష్ఠించుటచే కలుగు ఫలితము ఆనందమను మహత్తరమైన పంట. రైతుకి తన శ్రమకి ప్రతిఫలముగా దొరికినది పంట. రైతు శ్రమించిన దాని కంటె అధికముగా పంట పండినచో దానిని అమోఘమైన పంట అని (మంచి పంట అని) చెప్పుదుము. ఆ విధముగనే ఈ జ్ఞాన మార్గమున బోధించిన ప్రకారము అనుష్ఠించి సద్గతి నొందిన వారి అమృతమయమైన ఆనందము ఒక మహత్తరమైన పంట. సద్గతి నొందిన ఫలము కన్నా మహోన్నతమైన దానిని ఇచ్చుచున్నది ఈ దేవీకాలోత్తర జ్ఞాన మార్గము. ధ్యానానుభవము వృద్ధి చెంది పరిపక్వము చెందినచో, పొందదగినది మౌనానుభవమే. సర్వసాక్షి మాత్రముగ గోచరించు వానిని గజాననుడు అని చెప్పుచున్నారు. ప్రణవ స్వరూపుడగు కరి రూప దైవమును మనసారా ధ్యానింపుమని, గ్రంథారంభ సంప్రదాయ రీతిని తెల్పుతూ, అద్వైతానుభవమునకు సమమైన, మౌనస్థితి యగు స్వరూప స్థితిని ధ్యానింపుమని కూడా చెప్పుచున్నట్లున్నది.

**1వ పద్య తాత్పర్యము**

**దేవి:**

శ్రీ పార్వతీదేవి పరమశివుని నమస్కరించి వినయముతో చెప్పుచున్నారు: “సకల దేవతలకూ అధిపతియైన పరమేశ్వరా!

ప్రపంచములో నున్న అన్ని ప్రాణులకు ముక్తి నొసంగుటకై, దేనిని తెలిసికొన్నచో ఆ ముక్తిని పొందు మార్గమును కనుగొనవచ్చునో, ఆ శ్రేష్ఠమైన జ్ఞానమును ఆచారములను, తెలిసికొనవలెనని ఇచ్ఛ గల నాకు, జీవులయందు కరుణ గలవారగుటచే దానిని తెల్పి కరుణింపుడు''

## వ్యాఖ్య

ముక్తిని పొందు మార్గమును ఎట్లు తెలిసికొనవచ్చును? అను ప్రశ్నను, జీవుల పక్షమున అంబిక ఈశ్వరుని అడుగుతున్నట్లు అమరినది ఈ పాట. దేనిని తెలిసికొన్నచో (డొంక తిరుగుడుగా కాక), సూటిగా ముక్తి నొందవచ్చును? అనునదే దీని భావము. ముక్తినొందుటకు మార్గములు అనేకములున్నందున, వాటినన్నిటిని అనుష్ఠించుచు, కాలమును వృధాచేయక చూపించదగు మార్గమును తెల్పుడని అడుగుచున్నారు. అంతేగాక ముక్తి సుఖమైనది, అందరికీ సొంతముగా పొందదగినదే అని తెలియ జేయుచున్నారు.

జీవులపై తమకున్న కరుణచేతనే అంబిక ఈశ్వరుని దీనిని గురించి అడుగుచున్నారు. అయితే తమకంటె తమ నాయకుడగు ఈశ్వరునికే ప్రాణులందు కరుణ ఎక్కువ అని తెల్పి తమ నమ్రతను చూపించుచున్నారు దేవి. ప్రాణులందు గల కరుణచే దానిని అనుగ్రహించమని ప్రార్థించుచున్నారు. జీవుడు అజ్ఞాన స్థితిలో నుండుట వల్ల, జ్ఞానమునకు కావలసిన మార్గమును తెలిసికొన లేడు. అందువల్ల లోకమాత ఈశ్వరి, అజ్ఞానులు తరించుటకై జాలి

దలచి, వారి పక్షమున భగవంతుని దయతో చెప్పుమని కోరుచున్నారు. ఎందువలననగా ఈశ్వరుని కృప లేనిదే అణువైనను కదలదు.

ఆచార మనునది సాధకునికి నిర్మలత్వమునిచ్చి, మనస్సును శుద్ధపరచుటకు కావలసిన క్రమశిక్షణను కలుగజేయుట యగును. ఆచారములే ముక్తి కాదు. ముక్తి మార్గములోని సాధకుని మనసును కట్టుబాటులో నుంచి, విచారమునకు అర్హత నొంద చేయుచున్నవి. జ్ఞానము పొందు మార్గమున పయనించు వానికి ఆరంభమున ఆచారములు ఒక కంటి వంటివి. అందువల్ల అంబిక అడుగుచున్న ప్పుడు జ్ఞానమును, ఆచారమును తెల్పుడని అడుగుచున్నారు.

## 2వ పద్య తాత్పర్యము

## ఈశ్వరుడు

అంబిక యొక్క ప్రార్థన విన్న పరమేశ్వరుడు: స్త్రీ జాతికి రాణి వైనటువంటిదానా! ఏ సాధనా చతుష్టయమును అనుష్టించుటచే, ముముక్షువులైన వివేకులు, నిష్కళంకమై, మాటలకు అతీతమైన ముక్తిని పొందెదరో, అటువంటి జ్ఞానమార్గమును, ఆచార అనుష్ఠాన ములనూ, అందరూ జ్ఞానము పొందుటకై నేను నీకు, వివరముగా చెప్పుచున్నాను.

వ్యాఖ్య: ప్రాణులను తరింపచేయు మార్గమును అనుగ్రహింపు మన్న అంబికకు, పరమేశ్వరుడు అందరి ముక్తికొరకై ఆ మార్గమును వివరించుచున్నారు.

ముక్తి కోరువారు దేనివల్ల ఆ మహోత్కృష్టమైన బ్రహ్మ పదమును పొందెదరో, ఆ మార్గమును ఈశ్వరుడు చెప్పి అనుగ్రహించుచున్నాను. మోక్ష సుఖము ఇటువంటిదని ఎవరునూ చెప్పలేరు. అందుకొరకైన మార్గమును తెల్పి, దాని ప్రకారము అనుష్ఠించి ప్రతివారు దానిని సాక్షాత్తుగా అనుభవించి తెలిసికోవలెనే తప్ప, మాటలకు ఆలోచనలకి అందనిది.

జ్ఞానము అందరూ పొంది అనుభవింప తగినదేయని చెప్పుచున్నారు. జ్ఞానము (మోక్షసుఖము) ఎప్పుడునూ ఉన్న వస్తువే. క్రొత్తగా వచ్చునది కాదు. దానిని పొందుట ప్రతి ఒక్కరికి, జన్మతో వచ్చిన హక్కు. దానిని వదలి ఒక్క క్షణమైనను జీవించలేడు. ‘‘రెప్ప పాటు క్షణమైనను నామదినుండి పోని వాని పాదములకు మ్రొక్కెదన్’’ అని శ్రీమాణిక్య వాచకులు భక్తితో పాడిరి. దానిని వదలి వేరుపడినట్లు భ్రమించి జీవుడు అల్లాడుచున్నాడు. ఇటువంటి భ్రమలకు లోనుకాకుండ జీవులు ముక్తి నొందుటకు ఈశ్వరుడు జ్ఞానమార్గమును ఉపదేశించుచున్నారు.

### 3వ పద్య తాత్పర్యము

అందమైన ముఖముగల పార్వతీ! ఉత్తములై పక్వము చెందిన వారికి ఉపదేశింపతగు, ఈ కాలోత్తరమును జ్ఞానముచే, ఎవరికి ముక్తికి విత్తనమగు అపరోక్షజ్ఞానము హృదయమున వికసించదో, అటువంటివారు ఆకాశము వలె విస్తరించిన లెక్కలేని కోట్లాది శాస్త్రములను అభ్యసించి నేర్చుకొన్నను, ఏ రోజు కూడ వారికి స్వరూప జ్ఞానము ఉదయించదని తెలుసుకొనుము.

వ్యాఖ్య: (దేవీకాలోత్తరము-బ్రహ్మజ్ఞానము) జ్ఞానముతో స్వరూప జ్ఞానము అవగతము కాకున్నచో, కోట్లాది శాస్త్రములు చదివి తెలిసికొనుటవల్ల ఫలితము లేదు. సాధకుని మనస్సు అనేక శాస్త్రములను పరిశీలించి తెలిసికొనవలెనని ఆరాటముతో పరుగు లెత్తక, ఒకే మార్గమున నుండి పొందదగిన ఫలమును పొందుటకు, ధృడ సంకల్పముతో తన హృదయమునే అనుసరించవలెనని తెలుపుచున్నారు.

పైగా, జ్ఞాన శాస్త్రములలో అగ్రస్థానములో నున్నది కాలోత్తర జ్ఞానమే యని నొక్కి చెప్పుచున్నారు. ముక్తి కొరకు జ్ఞానము కావలెనన్నచో ఇదొక్కటే మార్గము. వేరు మార్గములో పోయినచో ఫలము లేదు అని, ఏకాగ్ర బుద్ధిని పొందుమని చెప్పుచున్నారు. వృథాగా తిరగకుండ, ఈ మార్గముననే పోయి జ్ఞానము పొందుమని ఉత్సాహపరచుచున్నారు.

ఈ కాలజ్ఞాన బోధ చాల తేలికైనది. దీనితో జ్ఞానము కలగక పోయినచో మరే విధముగా సాధ్యమగును? అని ప్రశ్నించి, సాధ్యపడదు. జ్ఞానమే! మార్గము అనుచున్నారు. అనగా నిర్విషయ పూర్ణ జ్ఞానమును సూచించుచున్నారు.

కాలజ్ఞానము = విద్యాతత్త్వము యొక్క జ్ఞానము - బ్రహ్మ జ్ఞానము.

కాలోత్తరము = విద్యాతత్త్వము యొక్క మహత్యము - ఉపదేశము . (సశేషం)

# శ్రీ భగవాన్ రమణమహర్షి స్మృతులు

## (శ్రీదేవరాజ ముదలియార్)

(గత సంచిక తరువాయి) అనువాదం: జి. శ్రీహరిరావు

శ్రీ భగవాన్ అనుగ్రహం వల్ల నా ఆశ్రమ నివాసము రెండవ భాగంలో, కొన్ని మంచి పనులు చేయగలిగాను. 1945 జనవరి ఒకటవ తారీఖు ఉదయం, ఒకరి తరువాత ఒకరు వరుసగా ముగ్గురు వ్యక్తులు నా దగ్గరకు వచ్చి, శ్రీ భగవాన్ దినదినము చేసిన అనుగ్రహ భాషణములను నేను జాగ్రత్తగా రాసి పెట్టాలని సూచించారు. ఈ సూచన కొత్తదేం కాదు. నేను 1942 చివరలో ఆశ్రమానికి వచ్చినప్పుడు చాలా మంది స్నేహితులూ, ఆశ్రమానికి విచ్చేసిన భక్తులూ,ఈ మాటే చెప్పారు. కానీ, సంవత్సరాది రోజున ముగ్గురు వ్యక్తులు వచ్చి ఒకే మాట చెప్పడంతో, నేనది శ్రీ భగవాన్ ఆజ్ఞగా స్వీకరించాను. శ్రీ భగవాన్‌తో ఈ విషయం చర్చించి, శ్రీ సర్వాధికారి అనుమతి తీసుకొని 'దినదినము శ్రీ భగవాన్‌తో' రాయటం మొదలు పెట్టాను. శ్రీ భగవాన్ సన్నిధిలో జరిగిన సంభాషణలు, శ్రీ భగవాన్ బోధనలు, సూచనలు భక్తుల ప్రశ్నలకు శ్రీ భగవాన్ సమాధానాలూ అందరికి ఉపయోగకరంగా వుంటాయి అని అనిపించిన వన్నీ, వ్రాతపూర్వకంగా భద్రపరచడం మొదలు పెట్టాను. 1945, 1946 సంవత్సరాలలో జరిగినవీ, తిరిగి 1948లో కొద్ది సంభాషణలను రాసి పెట్టడం జరిగింది. వీటిని 1952లో మొదటి భాగం గానూ, తిరిగి 1957లో రెండవ భాగంగానూ, 'దినదినమూ శ్రీ భగవాన్‌తో' అన్న శీర్షికతో ప్రచురించడం జరిగింది.

(తరువాత 1968లో ఈ రెండిటినీ కలిపి ఒకే గ్రంథంగా ప్రచురించారు).

## నాల్గవ అధ్యాయము

ఈ అధ్యాయములో, శ్రీ భగవాన్‌తో సంభాషించునప్పుడు, వారు స్వయంగా నాకు ప్రసాదించిన బోధనలను పొందుపరుస్తాను.

ఒక వేసవిలో, మధ్యాహ్నం సమయమున పాత హాలులో శ్రీ భగవాన్ సన్నిధిలో చేతి పంకా పుచ్చుకొని కూర్చొని వున్నాను. వారిని ఇలా ప్రశ్నించాను: ఒక మనిషి జీవితంలో ముఖ్యమైన సంఘటనలు-పుట్టిన దేశము, జాతీయత, కుటుంబము, వృత్తి, పెళ్ళి మరణము ఇత్యాదులు ముందే అతి కర్మఫలముననుసరించి నిర్దేశింపబడివుంటవని అర్థము చేసుకోగలను. కానీ యిది జీవితంలో చిన్న చిన్న విషయాలకు కూడా వర్తిస్తుందా? ఉదాహరణకు నా చేతిలో వున్న యీ పంకాను, ఇప్పుడు కింద నేల మీద పెడుతున్నాను. ఇది కూడా, ఫలానా ఆయన, ఫలానా సమయములో, ఈ పంకాను కదిలించి అక్కడ పెడతారని ముందే నిర్దేశింపబడుతుందా?''

''తప్పకుండా!'' అని శ్రీ భగవాన్ సమాధానమిచ్చారు.ఈ దేహము పుట్టినప్పుడే ఏం చెయ్యాలో, ఏయే అనుభవాలకు లోనవ్వాలో, ముందే నిర్ణయింపబడుతుంది అని వివరించారు.

''అయితే, వ్యక్తికి స్వతంత్రము, తను చేసిన పనులకి బాధ్యత వహించడమూ వుండవా?'' అని నేను నా సందేహము వ్యక్త పరిచాను.

శ్రీ భగవాన్ నా సందేహ నివృత్తి యిలా చేశారు: "వ్యక్తికి వున్న స్వతంత్రము ఒక్కటే! ఈ దేహాత్మ బుద్ధిని పోగొట్టుకొనుటకు వలయు జ్ఞాన సముపార్జనకు ప్రయత్నించడమే అతనికి వున్న స్వతంత్రము. ప్రారబ్ధవశాన కలుగు కర్మఫలాలన్నింటినీ యీ దేహము అనుభవించ వలసినదే. ఈ దేహముతో మమేకమై, కర్మ ఫలాలతో బంధాలు పెంచుకోవాలా, లేక దేహాత్మ బుద్ధిని తొలగించుకొని బంధరహితునిగా సాక్షీ మాత్రముగా వుండాలా అన్నదే వ్యక్తికున్న స్వాతంత్ర్యము."

ఈ సిద్ధాంతముతో వేదాంతులూ, పండితులూ అంగీకరించక పోవచ్చును. కానీ, శ్రీ భగవాన్‌కూ, నాకు మధ్య జరిగిన ఈ సంభాషణ సారాంశాన్ని నేను ఎట్టి పొరపాటూ లేకుండా పొందు పరచానని అనుకుంటున్నాను. శ్రీ భగవాన్ యిచ్చిన ఈ సమాధానము, మన తర్క జ్ఞానముతో రూపొందించుకున్న నిర్ణయాలకు భిన్నముగా వుండవచ్చునేమో కానీ, నాకు మాత్రము శ్రీ భగవాన్ చెప్పినది అక్షర సత్యము. ఈ సందర్భములో శ్రీ భగవాన్ తాయుమానువర్‌ను ఉదహరిస్తూ చెప్పిన మాటలు గుర్తుకొస్తాయి: 'ఇది అందరికీ బోధించే విషయము కాదు, చెప్పినా కూడా అది అంతులేని వాగ్వాదానికి దారి తీస్తుంది తప్పితే వేరు ఫలితముండదు.

"విధిని స్వశక్తి జయించగలదా?" అన్న చిరకాల ప్రశ్నకు, శ్రీ భగవాన్ 'ఉన్నది నలుబది'లో యిచ్చిన సమాధానము ప్రామాణికము. 'విధి', 'స్వశక్తి' (మది సంకల్పం అన్న వాటి మూల

మేదో తెలుసుకోని వారలనే ఈ ప్రశ్నలు బాధిస్తాయి. మూలము తెలుసుకున్నవారలు, ఈ వివాదాలనన్నిటిని విసర్జిస్తారు" ఇలాంటి ప్రశ్నలు ఉదయించినప్పుడు, శ్రీ భగవాన్ సర్వ సాధారణముగా ఇచ్చే జవాబు, ఈ 'విధి', 'స్వశక్తి' యెవరికి చెందినవి? ఆ సమాధానం దొరికితే యీ ప్రశ్నలు ఉదయించవు.

ఇంతకు ముందు నేను ఉదహరించిన తాయుమానువర్ గారి ఉపదేశము వల్ల నాకు ఒక విషయము గుర్తుకు వస్తుంది. శ్రీ భగవాన్‌కు కొన్ని నిశ్చితమైన అభిప్రాయాలుంటాయి. కానీ వారు వాటిని వ్యక్తపరచరు. అంతులేని చర్చలూ, శుష్కమైన వాగ్వాదాలూ వారికిష్టముండవు. వాటికి దూరంగా ఉండడమే వారి ఉద్దేశ్యము. శ్రీ భగవాన్‌తో నాకున్న చిరకాల సాన్నిహిత్యమూ, చనువుతో నేను గ్రహించిన విషయము యిది: తనలాగా పరిమితుల నన్నిటినీ అతిక్రమించిన వారూ, వర్ణాశ్రమ నియమాలనన్నిటినీ అధిగమించి సన్యాసము స్వీకరించిన వారు తప్పితే, మిగిలినవారందరూ కుల ధర్మాలను పాటించడం మంచిదని శ్రీ భగవాన్ అభిప్రాయం. ఆశ్రమం బయట కుల ధర్మాలను పాటించే వారు, ఆశ్రమంలో కూడా వాటిని పాటించాలనేది శ్రీ భగవాన్ సూచన. ఐతే యిలాంటి విషయాలలో వారెట్టి వాగ్వాదానికీ తావిచ్చేవారు కాదు. ముఖ్యంగా సాంఘిక సంక్షేమ కర్తలూ, పత్రికా విలేకరులూ తమ పేరును వాడుకుని, తమ మాటగా ఉదహరించే వారి విషయాలలో శ్రీ భగవాన్ మౌనము పాటించేవారు. తమ బోధనలను పాటించి సాధన చేసుకునే వారి పట్ల మాత్రమే శ్రీ భగవాన్ సమయము వెచ్చించే

వారు కానీ, శుష్కవాదాలకు దిగువారిపట్ల కాదు.

ఈ సందర్భములో నాకొక సంఘటన గుర్తుకొస్తున్నది. ఒకసారి, జయంతికో లేదా మహాపూజకో ఆశ్రమానికి వచ్చాను. పర్వదిన ఉత్సవం ముగిసిన ఒకటి రెండు రోజుల తరవాత హాలులోకి వెళుతుండగా నాకు తెలిసిన ఒక మహిళా కళాశాల ప్రధానోపాధ్యాయురాలు వారి సోదరితో నాకు యెదురు వచ్చారు. ఆమె నాకు చాలా సంవత్సరాలుగా తెలుసును. ఆమెను పలుకరించి కావాలంటే శ్రీ భగవాన్‌కు పరిచయం చేస్తానని చెప్పాను. వారు సరేనంటే, తిరిగి వాళ్ళను శ్రీ భగవాన్ వద్దకు తీసుకుని వెళ్ళి పరిచయం చేశారు.

ఆమె శ్రీ భగవాన్‌ను ఒక ప్రశ్న వేశారు: ''మనుష్యులు ఒక మూల కూర్చొని ధ్యానం చేసుకుంటూ తమ తమ ముక్తి కోసం ప్రయత్నించడం కంటే, సమాజ సేవ చేస్తే మంచిది కదా?'' ఈ ప్రశ్న కొత్తదేమీ కాదు. దీనికి శ్రీ భగవాన్ చాలా స్పష్టమయిన సమాధాన మిచ్చారు. 'శ్రీ మహర్షిబోధ'లో అది అప్పటికే ప్రచురింపబడినది: ''తన (ఆత్మ) సాక్షాత్కారము చేత పొందిన శక్తి వల్ల ఒక జ్ఞాని మానవాళికి యెంతో సేవ చేస్తారు. అనేక మంచి ఉపన్యాసకులు ప్రవచన కర్తలు మానవోద్ధరణకు చేయు ప్రయత్నముల కంటే జ్ఞాని యొక్క మౌనము చాలా ఉత్కృష్టమయినది.''

(ఈ రచన శ్రీ రమణాశ్రమము ద్వారా ప్రచురింపబడిన 'మై రికలక్షన్స్ ఆఫ్ భగవాన్ శ్రీ రమణ మహర్షి' అనబడే గ్రంథము నుండి అనువదింపబడినది.)

## శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# కల్నల్ ఎ.ఎన్.ఎస్. మూర్తి

**మల్లాది ఫణిమాల**

పరిపూర్ణమైన జ్ఞాని శ్రీరమణ మహర్షుల వారు. అటువంటి గురువు లభ్యం కావటమే అపురూపమైన వరం. అట్టి జ్ఞాని పట్ల శిష్యునికి ఉండవలసినది పరిపూర్ణమైన విశ్వాసం. భగవంతునికీ మనిషికి సంధాత గురువు.

బహిర్ముఖమయ్యే మనసుకి అంతరంగంలోని సారానికి వారధి గురువే! అట్టి గురువు పట్ల శరణాగతి, తపనా తీవ్రంగా ఉంటే అగోచరమైన మార్గం ద్వారానైనా సరే, అనుగ్రహం వచ్చి తీరుతుంది. శుద్ధ చైతన్యం మానవ రూపం దాల్చి మన నడుమ నడయాడి, మన స్థాయికి దిగివచ్చి భక్తులైన మనందరికీ ఆత్మ విద్యాబోధన చేసే భారాన్ని చేపట్టడం నిజంగా మన అదృష్టం. ఇలా పరబ్రహ్మం మానవ రూపంలో శ్రీరమణ మహర్షిగా అరుణాచలంలో ప్రవేశించగా, వారితో పరిచయము మరియు సంపర్కము ఏర్పరుచుకోగలిగిన అదృష్టవంతులలో ఒకరు కల్నల్ ఏ.ఎన్.ఎస్. మూర్తిగారు. గురు రమణులను పరిపూర్ణంగా శరణొంది తరించిన భక్తులు శ్రీ మూర్తిగారు.

ఏ.ఎన్.ఎస్. మూర్తిగారి యొక్క తల్లి గారి స్వగ్రామం అపర దక్షిణామూర్తి స్వరూపమైనటువంటి శ్రీరమణ మహర్షులవారు కౌమార దశలో వేంచేసి 50 సంవత్సరాలు అచ్చటి నుంచి కదలకుండా స్థిరంగా నిలిచి భక్తులకు, జిజ్ఞాసులకు,

ముముక్షువులకు, మోక్ష మార్గాన్ని అనుగ్రహించినటువంటి అరుణాచలం. చిన్నతనంలోనే శ్రీరమణులను దర్శించుకున్న అదృష్టవంతులు కల్నల్ ఏ.ఎన్.ఎస్. మూర్తిగారు.

ఆ రోజుల్లో శ్రీరమణులు విరూపాక్ష గుహలో నివాసం ఏర్పరచుకున్నారు. ఆ రోజుల్లో వారు బ్రాహ్మణ స్వామిగా పిలవబడే వారు. మూర్తిగారి తల్లిగారి పుట్టింట్లో అంటే తిరువణ్ణామలైలో ఉన్నప్పుడల్లా అరుణాచలం కొండెక్కి శ్రీరమణులను విరూపాక్ష గుహలో దర్శించుకునే భాగ్యం మూర్తిగారి వంటి పుణ్య పురుషులకు మాత్రమే దక్కింది. బ్రాహ్మణ స్వామి కౌమార దశలోనే ఆత్మ సాక్షాత్కారము పొందారని, అరుణాచల క్షేత్రంలో వారు చాలా ప్రసిద్ధులని మూర్తిగారు, వారి తల్లిగారు చెప్తే విని ఆశ్చర్య పోయేవారు.

కళాశాలలో చదువుకునే రోజుల్లో శ్రీరమణులను వారు ఎన్నో సార్లు కొండమీద దర్శించుకోవడం జరిగింది. నెల్లూరు నుంచి రైలు ప్రయాణం చేసి అరుణాచలం చేరుకునేవారు. శ్రీరమణుల బంగారు వన్నె మామూలుకంటే ఎక్కువగా మెరిసిపోతూ ఉన్నట్లు ఉండేది. వారి దయార్ద్రమైన నేత్రాలు మండుటెండలో అరుణాచలం చేరుకున్న మూర్తిగారికి ఉపశమనము, చల్లదనము కలిగించే రీతిలో ఉండేవి. అలా శ్రీరమణుల సన్నిధి చేరుకున్న మూర్తిగారు వారు అనుగ్రహించిన పండును ప్రసాదంగా స్వీకరించి వారికి సాష్టాంగ నమస్కారం చేసి వారి ఆశీర్వచనాలు పొంది, తిరిగి కాలేజీకి వెళ్లిపోయేవారు.

సకల జీవరాసుల పట్ల తమ గౌరవాన్ని శ్రీరమణులు తమ నడవడి ద్వారా, మాటల ద్వారా చూపేవారు. ఒక భక్తుడు, "నేను మ్రాను ఒకటే ఎలా అవుతాము?" అని అడిగితే శ్రీ రమణులు, "కదలని మనిషి చెట్టు. కదిలే చెట్టు మనిషి" అన్నారు! సకల జీవరాశుల పట్ల శ్రీరమణులకు గల ఏకదృష్టి ఇంత గొప్పగా ఉంటుంది. నిజానికి సమదృష్టిని మించినది ఏకదృష్టి! అది మనబోటి మానవులకు అగోచరం. "చెట్టు-చేమలు పశుపక్ష్యాదులు, కోతులు, పులులు, సర్పములు... వీటన్నిటి పట్ల శ్రీరమణులకు గల గౌరవం మాటలలో అభివర్ణించలేనిది", అని కల్నల్ ఏ.ఎన్.ఎస్. మూర్తిగారు అంటూ ఉండేవారు. ఒకరోజు మధ్యాహ్నం శ్రీరమణులు తమ దగ్గరే కూర్చుని ఉన్న కోతుల గురించి అవి కూడా మానవులే అన్నట్లు మానవులతో మాట్లాడితే ఎంత ఆదరంగా మాట్లాడతారో, అంతే ఆదరంగా ఆ కోతులను గురించి మాట్లాడారు. ఒక కోతిని 'నాయకుడు' అని, ఆ కోతికి గల గొప్ప లక్షణాలను శ్రీరమణులు ఎంతో పొగిడారు. రమణులు ఆహారం ఇస్తూ ఉంటే ఆ కోతులు, తండ్రి వద్ద నుండి ఆహారాన్ని స్వీకరిస్తున్న బిడ్డల వలె రమణుల వద్ద నుండి ఆహారము తీసుకోవడం గమనించిన మూర్తిగారికి ఎంతో ఆశ్చర్యం, ఆనందం కలిగాయి. అంతేకాదు! శ్రీరమణుల సమక్షంలో కోతులు ఎంతో పొందికగా ఉండడాన్ని వారు గమనించారు. ఆహారం స్వీకరించిన మరుక్షణమే కోతులన్నీ కూడా గంతులు వేసుకుంటూ అలవాటు ప్రకారం అరుణాచలం కొండ మీద ఉన్న బండరాళ్ల మీద దూకుతూ స్వేచ్ఛగా, హాయిగా

బాదరబందీ లేని జీవుల్లాగ వెళ్ళిపోయాయి. ఇలా ఏ జీవి పట్లనైనా, మహర్షి చూపే అపరిమితమైన కోమలత్వం ఎప్పుడూ మన కళ్ళ ముందు కనిపిస్తుంది. ధ్యానం చేసుకునే హాలులో గూడు కట్టుకుంటున్న పక్షిని చూసి వారు చిరునవ్వు ప్రసాదిస్తారు. ఇక అడవి కోతులకయితే శ్రీ భగవాన్ వద్ద భయం లేకపోగా, వారి పట్ల, వాటికి అమితమైన స్నేహ భావము మరియు ప్రేమ కూడా ఉండేవి! అలాగే ఇతర వనచరుల పైన, గోలక్ష్మి పైన రమణులకు గల ప్రేమ మరువరానిది. అన్ని జీవరాసుల పట్ల శ్రీరమణులు కనబరిచే కరుణ మరియు వాత్సల్యం మాటలకందనిదని శ్రీమూర్తి గారికి ఆశ్రమంలో గడిపినప్పుడల్లా అనిపించేది.

కళాశాల చదువుల హడావిడిలో పడటం వల్ల మద్రాసు నగర ఆకర్షణలో పడటం చేత చిన్నతనంలో శ్రీరమణ దర్శనం విషయమే వారు మరిచిపోయారు. ఎన్నో సంవత్సరాలు గడిచిన తర్వాత మళ్ళీ శ్రీరమణులను మూర్తిగారు దర్శించుకున్నారు. శ్రీరమణులే తనను పిలుస్తారని భావించి మూర్తిగారు హాలులో కూర్చున్నారు. ఒక్క క్షణం శూన్యంగా అపరిచితుణ్ణి చూసినట్లు, శ్రీరమణులు, వారి వైపు తమ దృష్టిని సారించారు. లోపలికి చొచ్చుకుపోతున్న శ్రీరమణుల చూపును మూర్తిగారు తట్టుకోలేకపోయారు. ఎఱుగవలసిన జ్ఞానాన్నంతా వారి దివ్య సన్నిధిలో ఆకళింపు చేసుకోవడానికి కావలసిన పునాదులు శ్రీరమణులు, మూర్తిగారికి, వారి కృపా కటాక్ష వీక్షణం చేత అనుగ్రహించడం జరిగింది.

ఒకసారి బెంగుళూరులో మూర్తిగారు ఒక లైబ్రరీలో పనిచేసే

ఆయన ఒకరు మూర్తిగారిని గుర్తుపట్టి శ్రీ ఆర్థర్ ఆస్బార్న్ గారు రచించిన 'టీచింగ్స్ ఆఫ్ శ్రీ రమణ' అనే పుస్తకాన్ని ఇచ్చి చదవమన్నారు. పుస్తకం చూడగానే మూర్తిగారికి ఎందుకనో దానిని చదువుదామనే గొప్ప ఆసక్తి మాత్రం కలగలేదు. ఆ పుస్తకాన్ని ఇంటికి తీసుకొని వెళ్ళి మిగిలిన పుస్తకాలతోపాటు పెట్టేశారు. మూర్తిగారు ఒక రోజు సాయంత్రం తీరిక వేళల్లో ఆ పుస్తకాన్ని తెరిచి చదవడం ఆరంభించారు. ఆ రోజు మొదలుకొని ఆ పుస్తకాన్ని విడవకుండా చదివి పూర్తి చేశారు. అంతే కాదు భగవద్గీత వలె సగౌరవంగా ఆ పుస్తకాన్ని సదా వారితోనే ఉంచుకునేవారు మూర్తిగారు!

ఆ పుస్తకంలో ప్రతి పుట ఒక సరికొత్త ఆవిష్కరణ వలె, ఉపశమనం వలె మూర్తిగారికి తోచింది. ఆ పుస్తకంలో వారి మనస్సులో మెదిలే ప్రతి ఆధ్యాత్మిక సందేహానికి సమాధానాలు దొరికాయి. చిన్నతనంలో వారు ఎఱిగిన యోగుల గురించి, మరియు బ్రాహ్మణ స్వామిగా వారికి సుపరిచితమైన భగవాన్ శ్రీరమణ మహర్షుల వారి గురించి ఎన్నో తెలియని విషయాలు మూర్తిగారికి ఆ పుస్తకం చదవడం ద్వారా తెలిశాయి.

పుష్పం సుగంధాన్ని వెదజల్లినట్లు శ్రీరమణులు శాంతి సౌరభాలను వెదజల్లుతారు. ఆ సౌరభాలను ఆస్వాదిస్తూ, శ్రీరమణుల గంభీర వైభవాన్ని సందర్శించిన అదృష్టవంతులలో కల్నల్ మూర్తిగారు ఒకరు. శ్రీరమణుల సన్నిధిలో నెలకొన్న పరమశాంతిని, ఆ శాంతి వల్ల కలిగే సుఖాన్ని గురు రమణుల కృప చేత మూర్తిగారు తమ సొంతం చేసుకున్నారు.

# Becoming an Instrument of God

Talk 23

Dr. K Subrahmanian

All our lives, right from our childhood, we are used to getting things from our parents and many other people—aunts, uncles, friends, etc. When this happens, we always say that it is our good fortune to get so many things. We should have a similar feeling when we are the giver and not the receiver. We should think that it is our good fortune when we are able to give to others. When it comes to giving, we feel it should be done only on Deepavali or on some other auspicious day. When it comes to receiving, we are prepared to receive anything from anybody on any day throughout the year. However, when it comes to giving, we hesitate—we wait for an occasion. There are people, however, who give whatever they can every day, and they do it without the knowledge of others because they don't want any publicity. The greatest gift that one can give, however, is to give oneself to others. This is called *sharir upakar*. If you unable to do that, then at least offer consoling words to people who are feeling down—who are depressed. We go to Bhagavan or to a temple because we want something—it could be *moksha*, or *abhaya*.In most cases, what we want is peace of mind. This is what the Lord will give if we serve other people quietly and gently, and without any publicity of any kind, whatsoever. This service need not be limited to just human beings.

It is not just an accident that Lord Krishna was always surrounded not only by *gopis*, but also by cows. The cows represent the animal kingdom—and where there are cows, there are also trees and plants, and so they are also represented. He, who is the cause of the entire universe, gives peace not only to the human beings, but also to the cows, other animals and plants. Hence on occasions like this Deepavali day, we should think about how best we can make use of the things available on this earth, and not waste it. There are certain things that we can buy, but even if we can afford them, we should ask ourselves whether we really need them. If they're not necessary, then we should make use of that amount to do something good with it—give it to the poor or buy something for them. That's why Bhagavan used to ask, "What is it that you can give anyone?" You realise that you are not giving anything because when you think about it, you are merely giving something that has been given to you by the Lord. Secondly, when you give something to another person, you are actually giving something to yourself because the joy that you get by giving to other people is something that you cannot get from anything else. If someone comes and asks something from us, the first thing we do is ask questions because we are afraid that they may come back every day and ask for something else. If, however, we give what they want with all sincerity, then this will not happen. If we give something with the thought, "I am not giving

it; I am only an agent. It is passing through me; it is not mine," then the happiness we get cannot be described.

